


నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

26 గురువారం నవంబర్ 2026 పేజీలు: 3

వనభోజనాలు అలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం



చేయండి:కురుపాటి సుదర్శన్

మర్రిగూడ-సత్యనిష్ఠ:మాదిగ ఉపకులాల కార్తీకమాస వనభోజనాలు మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్ పిలుపునిచ్చారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లో ఈనెల 29వ తారీఖున మాదిగల అలయ్ బలయ్ కార్తీకమాస వనభోజనాల కార్యక్రమాన్ని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ మహోత్తర కార్యక్రమ ముఖ్య ఉద్దేశం మాదిగ మరియు మాదిగ ఉపకులాల మధ్య ఐక్యతను పెంపొందించడం సామాజిక రాజకీయ చైతన్యాన్ని బలోపేతం చేయటం మాదిగ ఉపకులాల హక్కులు అభివృద్ధిపై చర్చించటం భవిష్యత్తు కార్యాచరణకు సమిష్టి నిర్ణయాలు తీసుకోవటం బహుజన సమాజంలో ఐక్యత సోదరా భావాన్ని చాటి చెప్పడం లాంటివి అని తెలిపారు, ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాదిగ మంత్రులు ఎమ్మెల్యేలు మాదిగ మేధావులు ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు వివిధ జిల్లాల మాదిగ ముఖ్య నాయకులు హాజరు కారున్నారని తెలిపారు , కావున ఈ వనభోజన మహోత్సవానికి మాదిగ-ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ఈ-కోర్టుతో పాటు మాన్యువల్ ఫైలింగ్‌కూ అవకాశం ఇవ్వాలి

- **నైట్ కోర్టులను వ్యతిరేకిస్తూ కోదాడలో న్యాయవాదుల నిరసన**
- **కోదాడలో న్యాయవాదుల విధుల బహిష్కరణ**



కోదాడ - నవంబర్ 25 (సత్యనిష్ఠ) కేసుల దాఖలులో ఆన్‌లైన్ (ఈ-కోర్టు) విధానంతో పాటు మాన్యువల్‌గా కూడా కేసులు స్వీకరించి, నంబర్ రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కోదాడలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. అలాగే సాయంత్రం వేళల్లో నైట్ కోర్టుల నిర్వహణను వ్యతిరేకిస్తూ కోదాడ కోర్టు ఆవరణలో న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ-కోర్టు ఫైలింగ్‌తో న్యాయవాదులు, కక్షిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మాన్యువల్ విధానాన్ని కూడా కొన సాగించాలని వారు కోరారు. సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు నైట్ కోర్టులు నిర్వహించాలన్న ప్రతి పాదనను వ్యతిరేకించారు. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్‌కు, న్యాయాధికారికి మెమోరాండం పంపారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సెక్రటరీ రామిశెట్టి రామకృష్ణ, కోడూరు వెంకటేశ్వర్లు, సాధు శరత్ బాబు, వేజళ్ల రంగారావు, రంజాన్ పాషా, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, తాటి మురళి, ఉయ్యాల నర్సయ్య, దొడ్డ శ్రీధర్, సామా నవీన్ కుమార్, నాగుల్ పాషాతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

కోదాడ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- **అధ్యక్షుడిగా రెవ.డా. వి. శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే కొర్నెలి.**
- **రెండేళ్ల పాటు కమిటీ కొనసాగుతుందని తెలిపిన కోర్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్.**




కోదాడ - నవంబర్ 25 (సత్యనిష్ఠ) కోదాడ నియోజక వర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజక వర్గ పరిధి లోని క్రైస్తవ పాస్టర్స్ ఫెలోషిప్ కోర్ కమిటీ చైర్మన్ రెవ.డా. కె. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణం లోని బెరాకా ప్రార్థనా మందిరంలో ఈ ఎన్నిక నిర్వహించారు. ?నూతన కమిటీ అధ్యక్షుడిగా రెవ.డా. వి. శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బిషప్ జె.జె. సామ్యూల్ సన్, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే కొర్నెలి, కోశాధికారిగా ఎం. రాము జెకర్యా, ఉపాధ్యక్షుడిగా ఎం. ఇశ్మాయేలు, చీఫ్ కో ఆర్డినేటర్‌గా ఆర్. జాషువా, కో ఆర్డినేటర్లుగా కె. సతీష్ చారి, వి. పరంజ్యోతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గోపిరెడ్డి, జెక్కి సామ్యూల్, ప్రసన్నకుమార్, స్త్రీల మైత్రి కార్యదర్శిగా కె. ప్రసన్నకుమారి, మోతే మండల అధ్యక్షుడిగా కె. సతీష్ అబ్రహం, కార్యదర్శిగా ఎ. రవి కుమార్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జె. దానియేలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని కోర్ కమిటీ చైర్మన్ రెవ.డా. కె. శ్రావణ్ కుమార్ తెలిపారు. నూతన కమిటీకి సీనియర్ బిషప్‌లు జె. సుదర్శనం, ఎ.జె. సామ్యూల్, సిహెచ్. లూకా కుమార్, కె. జోసఫ్, జె. సమూయేలు, ఎం. సుందరరావు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పి. సైమన్, కె. సురేష్, ఎం. రాజేష్, ఇ. ఉదమ్, కె. యేసుబాబు, కె. సామేల్, జాన్ పాల్, డేవిడ్ రాజారావు, దానియేలు, బెంజమిన్, రూపస్ నాయక్, పీటర్, మార్టిన్ లూతర్, ఆమోస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి పూనం ప్రదీప్ కుమార్

విఆర్ పురం-సత్య నిష్ఠ : పోలవరం జిల్లా రేకపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన సిపిఎం సర్పంచ్ అభ్యర్థి పూనం ప్రదీప్ కుమార్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామంలోని ప్రతి వీధిలో, ప్రతి ఇంటికి తిరుగుతూ తన "కత్తెర గుర్తు"పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేకపల్లి, అన్నవరం, ఉమ్మడివరం, రెడ్డిగుంపు, గొల్లగూడెం, ఎస్సీ కాలనీ, శుద్ధగూడెం గ్రామాలను ముంపు జాబితాలో చేర్పించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు.ప్రదీప్ కుమార్ ప్రచారానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఆయన వెళ్లిన ప్రతి చోటా మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతం పలుకుతూ మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రజల స్పందన చూస్తుంటే రేకపల్లి పంచాయతీలో ప్రదీప్ కుమార్ విజయం ఖాయమని కూటమి శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ ప్రచార కార్యక్రమ ంలో రేకపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న కూటమి నాయకులు మాజీ జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మామిడి రాజ, మాజీ ఉపసర్పంచ్ పాయం లక్ష్మణరావు, జనసైనికులు కొమ్మల రమేష్, వార్డు సభ్యులు గోలి వికాస్, బాగుల వరలక్ష్మి, గంటా రాజేశ్వరి, కల్లి మౌనిక, నాయకులు పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామ మూర్తి, సవలం. రాజేంద్రప్రసాద్, రమాదేవి, వరలక్ష్మి, రాజేశ్వరి, కిరణ్ కుమార్, పులి సాహెబ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని అండగా నిలిచారు..

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



దేవరకొండ, నవంబర్ 25 (సత్యనిష్ఠ): దేవరకొండ మండలంలోని ఇద్దంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జంగా చారి కుమార్తె వివాహ వేడుకలు హైదరాబాద్‌లోని ఎస్.పి.ఆర్ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్, మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారిరువురు నూతన దంపతులను ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదించారు. వారి నూతన వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జంగా చారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, దేవరకొండ స్థానిక నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

జీ మీడియా "దక్కన్ ఐకాన్స్" అవార్డు అందుకున్న విరాహత్ అలీ



హైదరాబాద్, నవంబర్ 25 (సత్యనిష్ఠ): హైదరాబాద్ దక్కన్ పరిధిలో వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతలు పొందుతున్న 12 మంది ప్రముఖులకు జీ జాతీయ మీడియా సంస్థ అందించిన "దక్కన్ ఐకాన్స్-2026" పురస్కారాన్ని దశాబ్దాల తరబడి సామాజిక, మీడియా రంగాల్లో సేవలందిస్తున్న సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అందుకున్నారు.బుధవారం నాడు బంజారాహిల్స్ లోని రెడిసన్ బ్లూ హోటల్ లో జీ మీడియా సంస్థ నిర్వహించిన సభలో, రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర సాగునీటి మరియు పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల చేతుల మీదుగా విరాహత్ అలీ ఈ పురస్కారాన్ని పొందారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల విద్యాసంస్థల చైర్మన్ ఫహీం ఖురేషి, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా ఖాన్, జీ సలాం టీవీ ఎడిటర్ తారిఖ్ ఫరీదీ, జీ తెలుగు ఛానెల్ ఎడిటర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు - పోతుల వెంకటేశ్వర్లు



దాచేపల్లి, నవంబర్ 25 (సత్యనిష్ఠ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా అమరావతి దేవస్థానములో చాముండేశ్వరి దేవి, అమరేశ్వర స్వామి సన్నిధిలో జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు, వారి సతీమణి ధనలక్ష్మి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. పరమశివుని ఆశీస్సులు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఉండాలని మనసారా ప్రార్థించారు. జై భీమ్, జై అంబేద్కర్ అని పోతుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

మార్కెట్ డైరెక్టర్ బానోతు అమర్ సింగ్ మృతి బాధాకరం

- **వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్**



కోదాడ - నవంబర్ 25 (సత్యనిష్ఠ) కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సీనియర్ నాయకుడు కోదాడ బాలాజీ నగర్ కు చెందిన బానోత్ అమర్ సింగ్ అకస్మతిక మృతి బాధాకర మని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. బుధవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన మార్కెట్ డైరెక్టర్ బానోతు అమర సింగ్ మృతదేహంపై పార్టీ కడువు కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సీనియర్ నాయకుడుగా మూడు సార్లు కోదాడ మార్కెట్ డైరెక్టర్ గా చేసిన అనుభవం తో చిన్న, పెద్ద తేడా లేకుండా అందరిని కలుపుకు పోతూ ఎక్కడ వివాదాలు చేయకుండా మృదు స్వభావి స్నేహశీలిగా పెద్ద దిక్కుగా ఉంటూ వయసులో చిన్నవారూ అయినప్పటికీ ఎక్కడ చిన్న చూపు, చులకన భావం చూడకుండా మమ్మల్ని గౌరవిస్తూ సొంత తోబుట్టుగా చైర్మన్ చెల్లెమ్మ అని ఆప్యాయతగా ప్రేమగా పిలుస్తూ మార్కెట్ అభివృద్ధికి చేయాల్సిన పనులలో సలహాలు, సూచనలు తన అనుభవాన్ని ఎంతో ప్రేమగా పంచుకునేవారని వారి అకస్మాత్తుగా మృతి చెందడం ఎంతో బాధను కలిగించిందన్నారు. వారి పవిత్రమైన ఆత్మశాంతి చేకూరాలని మనసారా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్న అన్నారు. వారి వెంట వైస్ చైర్మన్ షేక్ బషీర్, 7వ వార్డు కౌన్సిలర్ మాలోతు చైతన్య నాయక్, కోదాడ పట్టణ అధ్యక్షులు వట్టిపులి వెంకటేష్, మాజీ కౌన్సిలర్ మాలోత్ సైదా నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు భూక్యా రవి, మార్కెట్ డైరెక్టర్లు చింతకుంట్ల సూర్యం, మల్లు వెంకటరెడ్డి, తమ్మనబోయిన వీరబాబు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, మణెమ్మ, నూనె అభిరామ్, పిఎసిఎస్ డైరెక్టర్ బానోతు, గోబ్రా నాయక్, పాపనాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రదర్శన అద్భుతము, చూపరులను ఆకట్టుకుంది



కోదాడ - నవంబర్ 25 (సత్యనిష్ఠ) కోదాడ నియోజక వర్గం నడిగూడెంమండల కేంద్రం, విద్యా వృత్తిలో భాగంగా గణిత శాస్త్రంలో ఉన్న గుర్తులు, ఆకారాలు, విద్యార్థులకు సులభ తరంగా గుర్తుండేలా శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బుధవారం నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. గణితం లోని సర్కిల్స్, స్క్వేర్, ట్రయాంగిల్, రెక్టాంగిల్, ఓవెల్, డైమండ్, స్టార్, పెంటాగాన్, హెక్సాగాన్, హెక్టాగాన్, ఆకారంలో కూర్చొని విద్యార్థులు ప్రదర్శన ఇచ్చారు. గణితం అంటే విద్యార్థులకు భయం లేకుండా ఆట పాటలతో సులభంగా గుర్తుండేలా విద్యార్థులతో ఈ ప్రదర్శన నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన తెలిపారు. ప్రదర్శన ద్వారా చూసిన గుర్తులను ఆకృతులను విద్యార్థులు ఎల్లప్పుడూ గుర్తుంచుకునే అవకాశం ఉంటుందన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రాధాన్యత గల శాఖల్లో కీలక బాధ్యతలు అప్పగించాలి

- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



నల్లగొండ, నవంబర్ 25 (సత్యనిష్ఠ): రాష్ట్ర ప్రభుత్వంలో బీసీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రాధాన్యత గల శాఖల్లో అవకాశం కల్పించి, కీలకమైన పరిపాలనా బాధ్యతలు అప్పగించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకే సామాజిక వర్గానికి కీలకమైన బాధ్యతలు అప్పగిస్తూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ అధికారులకు మాత్రం ప్రాధాన్యత లేని శాఖల్లో అవకాశం కల్పించడం సరికాదన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన అనేకమంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తమ ప్రతిభ, అనుభవం, అంకితభావంతో ప్రభుత్వ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ, వారికి ప్రాధాన్యత కలిగిన శాఖల్లో తగిన అవకాశాలు కల్పించకపోవడం విచారకరమన్నారు. బీసీ అధికారులకు కీలక శాఖల్లో సమర్థత ఆధారంగా బాధ్యతలు అప్పగించాలని లింగంగౌడ్ ముఖ్యమంత్రిని కోరారు. అధికారుల కులం ఆధారంగా వివక్ష చూపకుండా, వారి ప్రతిభకు తగిన గుర్తింపు ఇవ్వాలన్నారు.

పంట అవశేషాలను కాల్చొద్దు..

- భూమికి సారాన్ని పెంచండి
- పంట వ్యర్థాల దహనంతో నేలలోని
- మిత్రజీవులకు నష్టం



గరిడేపల్లి, నవంబర్ 25 (సత్యనిష్ఠ): పంట కోతలు పూర్తయిన తర్వాత పొలాల్లో మిగిలిపోయే వరి గడ్డి, ఇతర పంట అవశేషాలను కొందరు రైతులు తొందర పాటుతో తగులబెడుతున్నారు. దీనివల్ల తాత్కాలికంగా పొలం శుభ్రంగా మారిన ప్పటికీ దీర్ఘకాలంలో భూమి సారవంతం తగ్గడంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలో సహజంగా ఉండే మిత్రజీవులు, సూక్ష్మజీవులు నశించే ప్రమాదం ఉంది. భూమిలోని సేంద్రియ పదార్థాలు తగ్గిపోవడంతో నేల నాణ్యత దెబ్బతింటుంది. ఫలితంగా భవిష్యత్తులో పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. అంతేకాకుండా పంట వ్యర్థాలను కాల్చడం వల్ల వెలువడే పొగతో వాయు కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యానికి కూడా ముప్పు ఏర్పడుతుంది. పంట అవశేషాలను తగులబెట్టకుండా భూమిలోనే కలియదున్నడం ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు సూచిస్తున్నారు. పంట వ్యర్థాలు క్రమంగా కుళ్లి సేంద్రియ ఎరువుగా మారుతాయి. దీనివల్ల నేలలో సేంద్రియ పదార్థాలు పెరిగి భూసారం మెరుగుప డుతుంది. నేలలో తేమ నిల్వ ఉండటం తో పాటు సూక్ష్మజీవుల అభివృద్ధికి కూడా అనుకూల పరిస్థితులు ఏర్పడతా యి. రైతులు పంట అవశేషాలను కాల్చే పద్ధతికి స్వస్తి పలికి, వాటిని భూమిలో కలియదున్నే విధానాలను అలవర్చుకోవాలి. వ్యవసాయ యంత్రాలు, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి. పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించాలంటే పంట వ్యర్థాల నిర్వహణపై ప్రతి రైతు ప్రత్యేక శ్రద్ధ చూపాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.

ఎన్‌డీసీఎంఎస్‌ను మార్క్‌ఫెడ్‌లో విలీనం చేయరాదు

- యథావిధిగా కొనసాగించాలి
- ఎన్‌డీసీఎంఎస్ పాలకవర్గ అత్యవసర సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం



నల్లగొండ, నవంబర్ 25 (సత్య నిష్ఠ): నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ (ఎన్‌డీసీఎంఎస్) సంస్థను టీజీ మార్క్‌ఫెడ్‌లో విలీనం చేయరాదని, ఎన్‌డీసీఎంఎస్‌ను యథావిధిగా కొనసాగి ంచాలని ఎన్‌డీసీఎంఎస్ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. బుధవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో ఏర్పాటు చేసిన నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థ లిమిటెడ్, నల్లగొండ అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జి. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యులు పాల్గొని మాట్లాడారు. నల్లగొండ నాగార్జున డీసీఎంఎస్ లిమిటెడ్‌లో 2022-23 సంవత్సరంలో 18 లక్షల 541.26 రూపాయల నష్టం వచ్చిందని చూపించారని, కానీ 2023-24 సంవత్సరం నుంచి లాభాల్లో నడుస్తుందని, 2023-24లో 70 లక్షల 78 వేల రూపాయలు మరియు 2024-25లో 14 లక్షల రూపాయల లాభాల్లో ఉన్నప్పటికీ, నల్లగొండ డీసీఎంఎస్‌ను నాలుగు వేల కోట్ల నష్టాల్లో ఉన్న మార్క్‌ఫెడ్‌లో విలీనం చేయడం కోసం ప్రతిపాదనలు పంపడంపై పలువురు పీఏసీఎస్ చైర్మన్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం పునరాలోచించి, విలీన ఉత్తర్వులను ఉపసంహరించి యథావిధిగా కొనసాగేలా ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. డీసీఎంఎస్‌ను నిర్వీర్యం చేసి సంస్థకు చెందిన వేల కోట్ల విలువైన ఆస్తులను మార్క్‌ఫెడ్‌లో విలీనం చేయడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతారని, పీఏసీఎస్‌లలో సభ్యులుగా ఉన్న లక్షలాది మంది రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. లాభాల్లో ఉన్న సంస్థను, నష్టాల్లో ఉన్న సంస్థలోకి విలీనం చేయడం శోచనీయమని, ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సవినయంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి మమత, ఎన్‌డీసీఎంఎస్ జిల్లా మేనేజర్ నాగిళ్ళ మురళి, ఎన్‌డీసీఎంఎస్ మాజీ చైర్మన్, కేతేపల్లి సింగిల్ విండో చైర్మన్ బొల్లా వెంకట్ రెడ్డి, తిప్పర్తి సింగిల్ విండో చైర్మన్ పాశం సంపత్ రెడ్డి, కనగల్ సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, అడ్డగూడూరు సింగిల్ విండో చైర్మన్ లింగనగోటి జ్యోజి, ఆత్మకూర్ (ఎం) సింగిల్ విండో చైర్మన్ గుండా రాజా లక్ష్మారెడ్డి, ఎడపల్లి సింగిల్ విండో చైర్మన్ దోటి శ్రీనివాస్, నిడిమండూరు చైర్మన్ అంజయ్య, వివిధ సింగిల్ విండో అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

గారకుంటపాలెం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను

- గ్రామ సర్పంచ్ పెద్ది కృపాకర్



నల్లగొండ-నవంబర్ 25 (సత్యనిష్ఠ): గారకుంట పాలెం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను అని గ్రామ సర్పంచ్ పెద్ది కృపాకర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామం నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలం లో ఉందని అన్నారు. అధికార పార్టీకి చెందిన ఎంపీ , ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలోనే ఉన్న అభివృద్ధి గురించి పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. తమ గ్రామం అన్ని రంగాలలో వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో రేషన్ షాప్ కూడా లేదని, పక్క గ్రామానికి వెళ్లి సరుకులు తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు , చేయూత పెన్షన్లు కూడా తమ గ్రామంలో పంచలేదని అన్నారు. గ్రామపంచాయతీలో ఎనిమిది మంది వార్డు మెంబర్లు ఉన్నారని అన్నారు . గ్రామ సభ ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశాన్ని ప్రతినెల నిర్వహిస్తున్నామని అన్నారు.

శ్రీ కృష్ణ సదర్ ఉత్సవ ఆహ్వాన పత్రం ఆవిష్కరణ

అనిల్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరణ



మిర్యాలగూడ, నవంబర్ 25 (సత్యనిష్ఠ): మిర్యాలగూడ విభాగం పరిధిలో యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తారీఖున శనివారం రోజున మిర్యాలగూడ యాదవ సంఘం భవనంలో సాయంత్రం నిర్వహించబోయే శ్రీకృష్ణ సదర్ ఉత్సవ ఆహ్వాన పత్రాన్ని ఏ.కే సేవా సంస్థ అధ్యక్షుడు, ఉన్నత న్యాయస్థాన న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ విభాగం యాదవ సంఘం నాయకులు గుండెబోయిన నాగేశ్వరావు, చింతల చెరువు లింగయ్య యాదవ్, కొర్రపిడత సురేష్ యాదవ్, చిమట యర్రయ్య యాదవ్, ఊరిబండి శ్రీనివాస్ యాదవ్, చి అంజి యాదవ్, కట్టెబోయిన నరేష్ యాదవ్, ముసగ నాగరాజు యాదవ్, ఆవుల బిక్షం, రావుల రాము యాదవ్, పిల్లి సైదులు యాదవ్, చింతలచెర్వు వెంకన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కంపాలపల్లి గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి

గ్రామ సర్పంచ్ పనస స్వప్న అశోక్ గౌడ్



నల్లగొండ-నవంబర్ 25 (సత్యనిష్ఠ): కంపాలపల్లి గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తూ ఉన్నాను అని గ్రామ సర్పంచ్ పనస స్వప్న అశోక్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ తమ గ్రామం నల్గొండ జిల్లా త్రిపురారం మండలంలో ఉందని అన్నారు. తాను గ్రామ సర్పంచిగా గెలిచిన తర్వాత గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని అన్నారు. గ్రామంలో కొన్నిచోట్ల సిసి రోడ్లు వేయించడం జరిగిందని అన్నారు. గ్రామానికి మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయని అన్నారు. గ్రామంలో ప్రధానంగా విద్యుత్ లోవోల్టేజీ సమస్య ఉందని అన్నారు. చేయూత పెన్షన్లు ఈ సంవత్సరం తమ గ్రామానికి 17 మంజూరు అయ్యాయని అన్నారు .20 వరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తిగా అయినవి అని అన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశాన్ని ప్రతినెల నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామసభ రెండేళ్లకు ఒకసారి నిర్వహిస్తున్నామని అన్నారు . తమ గ్రామపంచాయతీలో ఎనిమిది మంది వార్డ్ మెంబర్లు ఉన్నారని అన్నారు .గ్రామంలో మంచినీటి సమస్య లేదని అన్నారు. భూగర్భ జలాలు పెరగడానికి గ్రామంలో ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నామని అన్నారు.